క్లుప్తంగా

నేడు 'భూభారతి'పై అవగాహన

పాల్వంచరూరల్: మండలపరిధిలో జగన్నాథపురంలోని రైతువేదికలో ఆదివారం ఆర్‌ఓఆర్, భూభారతి చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వివేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి.పాటిల్ హాజరవుతారని రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ప్రారంభం

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ప్రారంభించారు. అధిక సంఖ్యలో పేర్లు నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.శారద కోరారు.

29 నుంచి ఉచిత శిక్షణ శిబిరం

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా 24 ఏరియా రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు జీఎం వీసం కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఇల్లెందులోని జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 29 నుంచి కోచింగ్ సెంటర్ ప్రారంభమవుతుందని, 18 ఏళ్ల లోపు పిల్లలు 28 తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఫుట్‌బాల్‌లో 25 మంది, బాస్కెట్ బాల్‌లో నిపుణులైన కోచ్‌లతో శిక్షణ ఉంటుందన్నారు.

వితంతు పింఛన్ ఆర్డర్ అందజేత..

సింగరేణి ఏరియా జీఎం వీసం కృష్ణయ్య చాంబర్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ సింగరేణి ఉద్యోగి తాజుద్దీన్ భార్యలు ఇరువురుకి నిబంధనల ప్రకారం పింఛన్ ఆర్డర్‌ను అందించారు.

వలస కూలీ మృతి

జూలూరుపాడు: మండలంలోని సురారం గ్రామంలో శనివారం అనారోగ్యంతో వలస కూలీ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పలువురు వలస కూలీలు మిర్చి కోతలు కోసం దుకు సురారం గ్రామానికి వచ్చారు. ఓ రైతు పంట పొలంలో వలస కూలీలు నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారు. వారం రోజులు నుంచి రవి అనే వలస కూలీ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మూడు రోజులుగా ఎండ తీవ్రత పెరగడంతో తీవ్ర అస్వస్థతకు గురై విరోచనాలు అవుతున్నాయి. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం బహిర్భూమికి వెళ్లి వస్తూ కళ్లు తిరిగి వరిపొలంలో పడిపోయి అక్కడక్కడే రవి మృతి చెందాడు. అదేవిధంగా మృతుడికి ఫిట్స్(మూర్చ) సంబంధిత వ్యాధి కూడా ఉన్నట్లు చెబుతున్నారు. మృతదేహాన్ని ఒడిస్సా రాష్ట్రానికి తరలించారు.

'ఉపాధి' పొడిగించాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేషన్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరికొంత కాలం కొనసాగించి పని కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా కూలీలతో కలిసి శనివారం కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన గ్రామాలలో నిధులు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ముమ్మరంగా ఇళ్ల సర్వే



సర్వే చేస్తున్న ఏవో సతీష్

ఇల్లెందురూరల్: పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రూపొందించిన అర్హుల జాబితాపై గెజిటెడ్ స్థాయి అధికారులు శనివారం పలు గ్రామాల్లో సర్వే చేపట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ లబ్ధిదారులతో మాట్లాడి వారి వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలు, ఇంటి నిర్మాణం కోసం చూపించిన ఖాళీ స్థలాన్ని తనిఖీ చేశారు. సర్వేలో అధికారుల వెంట పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉన్నారు.

లేబర్‌కోడ్‌ల రద్దుకు పోరాడుదాం..

సింగరేణి(కొత్తగూడెం): మేడే స్ఫూర్తితో పనిగంటల పెంపునకు, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు లివింగ్ వేతనానికి పోరాటాలు సాగిద్దామని, కార్మికుల హక్కుల అమలుకు మేడేను వాడవాడల నిర్వహించాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ షావలి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మేడే పోస్టర్లను జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతిచెందిన టీయూసీఐ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సంజయ్ సింగ్‌కు నివాళులర్పించారు. నాయకులు వై.గోపాల్‌రావు, పెద్దబోయిన సతీష్, రాజశేఖర్, చంద్రశేఖర్, శంకర్, మరియా, జ్యోతి, వజ్రమ్మ, తురాయ్ ఉన్నారు.



కొత్తగూడెం రైతుబజార్

కొనేవారు.. అమ్మేవారు.. ఎండాల్సిందే..తడవాల్సిందే!

రైతుబజార్ షెడ్లకు మరమ్మతులు కరువు

- ఎండ, వానకు తప్పని తిప్పలు
- అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం రైతుబజార్‌లో కూరగాయాలు అమ్మకాలు చేసే రైతులు, కొనుగోలు చేసే వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ఆరేళ్ల క్రితం రైతుబజార్‌ను తొలగించి అక్కడ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టారు. అనంతరం పక్కనే ఖాళీగా ఉన్న స్థలంలో కూరగాయలు అమ్మకాలు చేసే రైతులు, వ్యాపారులకు తాత్కాలిక షెడ్లు నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు రైతులు, వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానపడితే చాలు తాత్కాలిక షెడ్లలోనికి వర్షపు నీరు చేసి కూరగాయాలు పాడవుతున్నాయి. దీనికి తోడు ఎప్పుడు గాలిదుమారం వచ్చిన కూడా షెడ్లపై ఉన్న రేకులు, పట్టాలు కొట్టుకుపోతున్నాయి. ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఆయా తాత్కాలిక షెడ్లలో ఉక్కపోత, వేడితో రైతులు అవస్థలు పడుతున్నారు. వినియోగదారులు సైతం రైతుబజార్ షెడ్లలో 15 నిమిషాల పాటు ఉండలేని పరిస్థితి ఉంది. వేడి వల్ల అందులో నుంచి బయటకు వచ్చి ఎదురుగా ఉన్న మున్సిపల్ మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. దీని వలన వ్యాపారం జరగడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతులు అందజేసిన కూడా ప్రయోజనం లేదని వాపోతున్నారు.

120కు 80 దుకాణాలే..

రైతుబజార్ తాత్కాలిక షెడ్ల ప్రారంభంలో దాదాపు 120 దుకాణాల వరకు రైతులు ఏర్పాటు చేసి అమ్మకాలు చేసే వారు. ప్రస్తుతం ఆయా కూరగాయాల దుకాణాలు ప్రస్తుతం 80 వరకే మిగిలాయి. న్సిపల్ మార్కెట్ వారు కూడా రైతుబజార్‌కు ఎదురుగా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని, దీంతో రైతుబజార్‌లో వ్యాపారం తగ్గిపోయిందని రైతుబజార్ వారికి, మున్సిపల్ మార్కెట్ వారికి గొడవ జరిగడంతో మున్సిపల్ అధికారులకు గొడవను ఆపారు. ఇదిలా ఉండగా రైతుబజార్ తాత్కాలిక షెడ్ల ముందుకు కూడా వాహనాలను వినియోగదారులు నిలుపే చేసే వీలు లేకుండా మున్సిపల్ మార్కెట్ వారు నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలను ఏర్పాటు చేయడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు.

మరమ్మతులు తప్పనిసరి..

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితి లేకపోవడం వలన తాత్కాలిక షెడ్లకు మరమ్మతులు చేయించాల్సిన అవసరముంది. షెడ్ల పైకప్పు ఎత్తు పెంచి వర్షపు నీరు అందులోనికి రాకుండా, చుట్టూ ప్రహరీ నిర్మించాలని రైతుబజార్‌లోని రైతులు, వ్యాపారులు ఎప్పడి నుంచో పోరాటం చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటుగా డైలీ మార్కెట్‌కు సంబంధించి నిబంధనల ప్రకారం మున్సిపల్ వారు షాపులకు విధించిన చార్జీలను మాత్రమే వసూళ్లు చేయాలని కోరుతున్నారు. నిబంధనల ప్రకారం వసూళ్లు చేయకపోవడంతో రైతులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి షెడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. దీంతో పాటు ప్రైవేటు వ్యాపారస్తులు ఎక్కడపడితే అక్కడ తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయడంతో రైతుబజార్ వ్యాపారం తగ్గుతుందని ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ సమస్యలన్నింటిపై ఇటీవల మున్సిపల్ అధికారులకు వినతిని అందజేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ సుజాతను ఫోన్‌లో వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించలేదు.



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

సుజాతనగర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం కల్పిస్తున్న బోనస్ పొందాలంటే రైతులు ధాన్యాన్ని శుభ్రపరిచి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, డీటీ మహేష్, ఏఓ నర్మద, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నాయకులు నాగా సీతారాములు, చింతలపూడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి పోగొట్టి మా పొట్టలు కొట్టొద్దు'

ఉపాధి పనుల మూలంగానే వెళ్లదీసుకుంటున్నామని, ఉపాధి పోగొట్టి తమ పొట్టలు కొట్టొద్దని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఎదుట ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలు విలీనం కావడంతో ఈ గ్రామాల్లో రెండు రోజులుగా అధికారులు ఉపాధి పనులు నిలిపేశారు. ఈ నేపథ్యంలో భూభారతి చట్టంపై అవగాహన నిమిత్తం శనివారం కలెక్టర్ స్థానిక రైతువేదిక వద్దకు వచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ ఎదుట కూలీలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. విలీన పంచాయతీల్లో పర్యటించి కార్పొరేషన్‌లో కలిపేందుకు అనువుగా ఉన్నాయో లేదో చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ కూలీల ఉపాధి విషయాన్ని పరిశీలిస్తానన్నారు.

బీఆర్‌ఎస్ జెండా..తెలంగాణకు అండ



జెండా ఎగురవేస్తున్న రేగా కాంతారావు

సూపర్‌బజార్(కొత్తగూడెం): కేసీఆర్ అంటేనే తెలంగాణ అని, బీఆర్‌ఎస్ జెండానే తెలంగాణకు అండ అని పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. బీఆర్‌ఎస్ ఆవిర్భవించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా కొత్తగూడెంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రేగా మాట్లాడుతూ కేసీఆర్ ఒక్కరే మొదటి అడుగు వేసి రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. ఇప్పుడు కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అభివృద్ధి చేయకుండా, పేదల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. అనంతరం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుతో పాటు నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులకు బస్సులు

పాల్వంచ: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు వెళ్లే వారి కోసం బస్సులు ఏర్పాటు చేశామని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నాయకులు వనమా రాఘవేందర్ రావు, కిలారు నాగేశ్వరరావు, సరస్వతి, మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, బత్తుల మదుచంద్, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి, రవిచంద్ర, డిష్ నాయుడు, నాగేశ్వరరావు, ప్రకాష్, చందు నాయక్, ప్రవీణ్, గురువయ్య, సురేష్ ఉన్నారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు

పాల్వంచరూరల్: ఉపాధ్యాయులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుని, విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శిబి.రాజు అన్నారు. పెద్దమ్మగుడి సముదాయంలో యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. రెండో రోజు శనివారం ఆయిన విద్యారంగం-శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై బోధించారు. విద్యార్థుల్లో మూఢ నమ్మకాలను తొలగించాలని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, బి.మురళిమోహన్, ఏ.పద్మలత, వరలక్ష్మి, బి.జానకిరాములు, అరవపల్లి సత్యనారాయణ, ఏ.నర్సింహారావు, ఎస్.ఇంద్రాసేనారెడ్డి, ఎం.రాజయ్య పాల్గొన్నారు.

పార్ట్‌టైం ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి



మాట్లాడుతున్న యాదగిరి

పాల్వంచ: విద్యాశాఖ సమగ్ర శిక్షలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 23వేల మంది పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లను (పీటీఐ)లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ.. పీటీఐలను వేసవి సెలవుల తర్వాత విధుల్లోకి తీసుకుంటామనడం సరైంది కాదని, సమ్మె విరమణ ఒప్పందాలలో పీటీఐలకు 12 నెలల వేతం అమలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చి విస్మరించిందన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భట్టు చందర్ లాల్, ప్రభాకర్, శ్రీనివాస్, కిషన్, గంగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే డే

సూపర్‌బజార్(కొత్తగూడెం): కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మారుస్తూ కార్పొరేట్ జపం చేస్తున్న కేంద్రంలోని కార్పొరేట్ ప్రభుత్వాన్ని తట్టిలేపే విధంగా మేడే ఉత్సవాలను జరుపుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. చుంచుపల్లి మండలంలోని కమ్మవారి కల్యాణ మండపంలో శనివారం మండలాల సీపీఐ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులెవరైనా కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రజాసంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తున్నారన్నారు. నాయకులు నరాటి ప్రసాద్, దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగింటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, మండలాల కార్యదర్శులు వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, బొర్రా కేశవరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, భాస్కర్, వీరాస్వామి, నుమంతరావు, రాములు, కె.రత్నకుమారి, మాతంగి లింగయ్య, పాపారావు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఇల్లెందు: 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిన మోదీ సర్కార్ నిర్ణయానికి వ్యతిరేకంగా మేడేను నిర్వహించాలని సీఐటీయూ పేర్కొంది. శనివారం ఇల్లెందులోని ఏలూరి భవన్‌లో జరిగిన సీఐటీయూ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ.. కార్మికులు పని చేసే పని ప్రదేశంలో మేడే జెండాలు ఎగురవేయాలని కోరారు. నబీ, కృష్ణ, సుల్తానా,రమణ, ఉమాదేవీ ఉన్నారు. అదేవిధంగా ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు సారంగపాణీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాసుద్దీన్ సీహెచ్‌పీ వద్ద జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మేడే విజయవంతం కోరుతూ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. తోడేటి నాగేశ్వరరావు, మోహన్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టేకులపల్లి: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం తుమ్మల చలక గోదాంవద్ద మేడే పోస్టర్లను హమాలీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. నాయకులు దుబాకుల ప్రసాద్ భూక్య మహేష్, ఊకే శ్రీరాములు, సురేష్, భూక్య దేసు , భూక్య రవి, గుగులోతు భావ్‌సింగ్, బాదావత్ బిచ్చు, బన్సి తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి



క్యాంపునకు హాజరైన బాలబాలికలు

సింగరేణి(కొత్తగూడెం): సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి జీఎం పర్సనల్ (ఐఆర్‌పిఎం) కవితా నాయుడు అన్నారు. ఈ మేరకు ఈనెల 17న 'సాక్షి'లో ప్రచురితమైన 'సమ్మర్ క్యాంపు ఎప్పుడో' అన్న కథనానికి స్పందించిన యాజమాన్యం శనివారం సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో నెలరోజులు పాటు జరుగనున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును ప్రారంభించింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... వివిధ క్రీడా విభాగాల్లో ఈనెల 26 నుండి మే 20 వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.

సాక్షి ఎఫెక్ట్..

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సింగరేణి(కొత్తగూడెం): మే 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, మేడేను సింగరేణి వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కార్మికులను పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సెంట్రల్ వర్క్‌షాపులో జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించనున్న సమ్మెను కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

గడ్డివామి దగ్ధం

ఇల్లెందురూరల్: మండలంలోని ఇందిరానగర్‌లో నల్లమోతు వెంకటయ్యకు చెందిన ఐదెకరాల గడ్డివామి శనివారం దగ్ధమైంది. అకస్మాత్తుగా మంటలు రావడంతో స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ ప్రమాదంలో వెంకటయ్యకు సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు.

ఉగ్రవాదుల దాడిపై నిరసనలు



కొత్తగూడెంఅర్బన్: నిరసన తెలుపుతున్న నాయకులు



పాల్వంచ: ఇంజనీర్ సంఘాలు..

కొత్తగూడెంఅర్బన్: పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులకు నిరసనగా కొత్తగూడెంలోని వ్యాపార సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి పట్టణంలో శనివారం శాంతియుత ర్యాలీని నిర్వహించారు. నాయకులు మొరిశెట్టి భవాని ప్రసాద్, పల్లపోతు వాసు, లక్ష్మణ్ అగర్వాల్, వివిధ పార్టీ నాయకులు రంగాకిరణ్, కోనేరు చిన్ని, నాగాసీతారాములు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఇంజనీర్ల సంఘాలు...

పాల్వంచ: ఉగ్రవాదుల దాడిని తెలంగాణా స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ 5,6,7 దశల బ్రాంచీల ఆధ్వర్యంలో ఖండించారు. ఈ మేరకు స్థానిక కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్‌లో అసోసియేషన్ల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి నివాళులర్పించారు. నాయకులు బ్రహ్మాజీ, జయభాస్కర్, సంపత్, రాజేందర్, జోలి శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, పుల్లారావు, వెంకటేశ్వర్లు, రవీందర్, కోటేశ్వరరావు, సీతారామి రెడ్డి, రామదాసు, ప్రతాప్, వరకోటి శ్రీనివాస్, చంద్ర కళాదర్, అరుణ్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

టేకులపల్లి: ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో దేశానికి అండగా నిలిచేందుకు దేశ పౌరులంతా ముందుకు రావాలని తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలోతు జగ్గదాస్, బాణోత్ లక్ష్మా పిలుపునిచ్చారు. ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి



సమావేశంలో నాయకులు, కార్మికులు

ఇల్లెందు: కాంట్రాక్ట్ కార్మికుల వెతనాలు పెంపుదల కోసం ఈ నెల 30న హెడ్డాఫీస్ ఎదుట ధర్నా నిర్వహించాలని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో జేఏసీ నేతలు యాకుబ్ షావళీ, కృష్ణ, రాంసింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని ప్రకటించి 17 నెలలు కావస్తున్నా ఎలాంటి నిర్ణయం తీసుకోవటం లేదన్నారు. కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మల్లెల వెంకటేశ్వర్లు, రఘు, మంజు, విజయ,రాజేశ్వరీ, ఫాతిమా, తరుణ్, జమున, గంగా తదితరులు పాల్గొన్నారు.